# పిల్లల కొరకు బైబిలు

## బహుమతులు

# పేతురు యొక్క ప్రార్ధనా శక్తి




వ్రాసిన వారు: Edward Hughes
అనువాదము చేసినవారు: Paul Prabhakar P.
వివరించిన వారు: Janie Forest
దత్తత చేసుకున్న వారు: Ruth Klassen


కథ 57 నుండ 60


**www.M1914.org**

***Bible for Children,*** *PO Box 3, Winnipeg, MB R3C 2G1 Canada*



అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.


**తెలుగు** Telugu







దొర్కా అను పేరుగల మంచి
క్రైస్తవురాలు యొప్పేలో
మరణించింది. ఆమె స్నేహితులు
ఆమె శవమును కడిగి మేడగదిలో
పరుండబెట్టి ఆమె కొరకు
ప్రలాపించారు.
3


లుద్ద యొప్పేకు దగ్గరగా
ఉండుటచేత పేతురు
అక్కడ ఉన్నాడని శిష్యులు
విని, ఆలస్యము చేయక
తమ యొద్దకు రావలెనని
పేతురుకు కబురుపంపారు.
4


పేతురు వచ్చినప్పుడు వారు
అతనిని మేడ గదిలోనికి
తీసుకుపోయారు.
విధవరాండ్రందరు వచ్చి
ఏడ్చుచు దొర్కా
తమతోకూడ ఉన్నప్పుడు
కుట్టిన అంగీలను
వస్త్రములను అతనికి
చూపించారు.
5


పేతురు అందరిని బయటకు
పంపి మోకాళ్లూని ప్రార్థన చేసి
శవమువైపు తిరిగి "దొర్కా,
లెమ్ము" అనగానే ఆమె
కన్నులు తెరచి పేతురును
చూచి లేచి కూర్చున్నది.
6


పేతురు ఆమెకు చెయ్యి
యిచ్చి లేవనెత్తి, పరిశుద్ధులను
విధవరాండ్రను పిలిచి
ఆమెను సజీవురాలిగా వారికి
అప్పగించాడు. ఇది యొప్పే
అంతట తెలిసినప్పుడు
అనేకులు ప్రభువునందు
విశ్వాసముంచారు.
7


పేతురు యొప్పేలో సముద్రపు దరినున్న సీమోను అను
ఒక చర్మకారునివద్ద అనేకదినములు నివసించాడు. ఒక
దినమున అతడు మేడపైకి ఎక్కి ప్రార్థించుచుండగా
ముగ్గురు మనుష్యులు పేతురును
వెదకుకుంటు వచ్చారు.
8


ఈ ముగ్గురు మనుష్యులు కొర్నేలి అను భక్తిపరుడైన ఒక
రోమా అధికారి యొక్క సేవకులు. దర్శనములో దేవుని
దూత కొర్నేలితో– యొప్పేకు మనుష్యులను పంపి పేతురును
పిలిపించుము;
JOPPA
అతడు సముద్రపు
దరినున్న సీమోను
అను ఒక చర్మకారుని
యింట దిగియున్నాడు, నీవు
చేయవలసినది అతడు నీకు
బోధిస్తాడు అని
చెప్పాడు.
9


మేడ గదిలో ప్రార్థించుచుండగా పేతురు ఒక దర్శనమును చూచాడు.
ఆ దర్శనములో నాలుగు చెంగులు పట్టి దింపబడిన పెద్ద దుప్పటివంటి ఒక
విధమైన పాత్ర భూమిమీదికి దిగివచ్చుట చూశాడు. అందులో అనేకమైన
పక్షులు జంతువులు ఉన్నాయి. పేతురు
దేవునితో అవి అపవిత్రమైనవని
చెప్పాడు. అంటే
అపవిత్రమైన
జంతువులను
పక్షులను మత
నిష్ఠగల యూదులు
తినరు. అకస్మాత్తుగా
ఆకాశమునుండి వాటిని
చంపి తినమని
ఒక శబ్దము
వినిపించింది.
10


వద్దు ప్రభువా– నిషిద్ధమైనది
అపవిత్రమైనది ఏదైనను
నేనెన్నడును తినలేదని పేతురు
చెప్పగా మరల రెండవ సారి ఆ
శబ్దము వినబడి– దేవుడు
పవిత్రముగా చేసినవాటిని నీవు
నిషిద్ధమైనవాటిగా ఎంచవద్దు
అని అతనికి వినబడింది.
ఈలాగు మూడుసార్లు
జరిగింది. వెంటనే ఆ
పాత్ర ఆకాశమునకు
ఎత్తబడింది.
11


ఈ దర్శనము యొక్క భావమును పేతురు
అర్థము తెలుసుకోలేకపోయాడు. అతడు
దీనిని గురించి ఆలోచించుచుండగా దేవుడు
పేతురుతో– ముగ్గురు మనుష్యులు నిన్ను
వెదకుచున్నారు. నీవు
వారితో వెళ్లు అని
చెప్పాడు.
12


తన యింటికి పిలువనంపించి నీవు చెప్పు మాటలు
వినవలెనని పరిశుద్ధదూత చేత బోధించబడి కొర్నేలి
మమ్ములను నీ యొద్దకు పంపాడని వారు పేతురుతో
చెప్పారు. దేవుడే వారిని నడిపించాడని
పేతురు తెలుసుకొని తన
ఆరుగురు స్నేహితులతో
కలిసి కొర్నేలి యింటికి
వెళ్లాడు.
13


బహుశా పేతురు అన్యుడైన కొర్నేలి
యింటిలోకి ప్రవేశిస్తుండగా దేవుడు
అందరినీ ప్రేమిస్తున్నాడని
ప్రజలందరు యేసును
లోకరక్షకుడిగా అంగీకరించాలని
దేవుడు కోరుకుంటున్న విషయాన్ని
అర్థము చేసుకొనిఉంటాడు.
పేతురు లోపలికి రాగా కొర్నేలి
అతని పాదముల మీద పడి
నమస్కారము చేశాడు.
14

పేతురు అతనిని లేవనెత్తి "నేను కూడ నరుడనే" అని కొర్నేలితో చెప్పాడు. యింటిలో అనేకులు కూడియుండుట చూచి పేతురు వారితో– "అన్యజాతివానితో సహవాసము చేయుటయైనను, అట్టివానిని ముట్టుకొనుటయైనను యూదునికి ధర్మము కాదని మీకు తెలుసు."



15

"కాని ఏ మనుష్యుడును నిషేధింపదగినవాడనియైనను అపవిత్రుడనియైనను చెప్పకూడదని దేవుడు నాకు చూపించియున్నాడు" అని వారితో చెప్పాడు.



16

పేతురు అక్కడనున్న యూదులుకాని అన్యజనులకు యేసు దేవుని కుమారుడని ఆయన సిలువపై మరణించి మూడవదినమున తిరిగిలేచి లోకరక్షకుడయ్యాడు అని ప్రకటించాడు. పేతురు ఈ మాటలు ఇంక చెప్పుచుండగా అందరిమీదికి పరిశుద్ధాత్ముడు వచ్చాడు. వారందరూ దేవుని స్తుతించారు. పరిశుద్ధాత్మ అన్యజనులమీద కుమ్మరింపబడడం చూచి పేతురుతో వచ్చిన స్నేహితులు ఆశ్చర్యపోయారు. పేతురు వారికందరికి బాప్తిస్మమిచ్చాడు.



17

అన్యజనుల యొద్దకు పోయినందుకు యెరూషలేములో ఉన్నవారు పేతురుతో వాదము పెట్టుకొన్నారు. అప్పుడు పేతురు తాను కొర్నేలి ప్రార్థన చేయుచుండగా జరిగిన విషయములను వారికి వివరించినప్పుడు వారు మరేమియు అడ్డము చెప్పక దేవుని మహిమపరచారు.



18

పేతురు యొక్క ప్రార్థనా శక్తి

ఈ కథను మనము బైబిలులో

అపొస్తలుల కార్యములు **9-12** అధ్యాయములు

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును”
కీర్తనలు 119:130

దేవునికి తెలుసు మనము చెడుపనులు చేససిమున్నాము అని,
ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు. పాపము వలన వచ్చు జీతము మరణము.

దేవుడు మనలను బహుగాప్రేమించి మనపాపములకు బదులుగా తన కుమారుడైన యేసును సిలువపై మరణించుట కొరకును మరియు మన పాపముల కొరకు శిక్షను భరించుటకును పంపబడెను. యేసే సజీవుడై పరలోకమునకు తిరిగి వెళ్ళెను. ఇప్పుడు మన పాపమును దేవుడు క్షమించును.

నీపాపములనుంచి వెనుతిరగాలి అనుకుంటె, దేవునితో ఈలాగ్గున చెప్పుము: ప్రియమైన దేవా, యేసు నా కొరకు మరణించి తిరిగి సజీవుడైనావని నేను నమ్ముచున్నాను. దయచేసి నాజీవితములోనికి రమ్ము మరియు నాపాపములను క్షమించుము ఆ విదముగా నేను కొత్త జీవితమును పొందెదను. మరియు సదాకాలము నీతో ఉండెదను నేనీ బిడ్డగా జీవించుటకు సహాయము దయచేయుము దేవా. ఆమెన్. యోహాను 3:16

ప్రతీ రోజు బైబిల్ చదివి దేవునితో మాట్లాడుము!